క్లుప్తంగా

భూకబ్జాకు పాల్పడుతున్న నాయకులు

న్యూశాయంపేట : ప్రభుత్వ, చెరువు శిఖం భూములను అధికార పార్టీ నాయకులు కబ్జా చేస్తున్నారని బీజేపీ వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు రమేష్ ఆరోపించారు. ఈమేరకు ఆదివారం వరంగల్ చింతల్ బ్రిడ్జి నుంచి కబ్జాకు గురైన స్థలం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అక్కడ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మధుసూదన్, శ్రీధర్, రాజ్‌కుమార్, అనిల్, మహేష్, రాజేంద్రప్రసాద్, చంద్రమోహన్, కోటి, మధుకుమార్, సంపత్, మల్లికార్జున్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బంది కలగకుండా చూడాలి



కాజీపేట : ఫాతిమా ఉత్సవాలను తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. ఫాతిమా మాత ఉత్సవాలను పురస్కరించుకొని కాజీపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీస్ సిబ్బందికి ఆదివారం డ్యూటీలను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పనిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా లేకుంటే పార్కు స్థలాలు కబ్జా



హసన్‌పర్తి: ప్లాట్ల యజమానులు ఐక్యంగా లేకుంటే వెంచర్‌కు సంబంధించిన పార్కు స్థలాలు కబ్జాకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని సురభి ఎంక్లేవ్ అసోసియేషన్ అభిప్రాయ పడింది. అసోసియేషన్ సమావేశాన్ని ఎంక్లేవ్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్దూరి స్వామిరావు అధ్యక్షతన జరిగిన పలు అంశాలపై చర్చించారు. కొంతమంది రియల్టర్లు ఇప్పటికే పార్కు స్థలాలను చదును చేశారని అన్నారు. అప్రమత్తంగా లేకుండా ప్లాట్లు కూడా ఆక్రమణకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. కబ్జాలకు సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ఎంక్లేవ్‌లో విద్యుత్ స్తంభాలు నివాస గృహాలకు అనుమతి తీసుకోవాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు అన్నమనేని అప్పారావు, ప్రధాన కార్యదర్శి పుల్లూరి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ అర్షనపల్లి శ్రీధర్‌రావు, ఆర్గనైజర్ ప్రవీణ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు, ప్లాట్ల యజమానులు పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం



కాజీపేట: అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలను కాజీపేట 61వ డివిజన్ సిద్ధార్థనగర్ పార్కులో కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎలకంటి రాములు, కుమ్మరి కోటిలింగంతో పాటు బీఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కాజీపేట: కాజీపేట పట్టణ ప్రదేశ్ గంగపుత్ర (బెస్త) సంఘం ప్రధాన కార్యదర్శిగా పాక ఓంప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం ప్రధాన కార్యాలయంలో ఆదివారం జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఓంప్రకాష్‌ను సభ్యులు సన్మానించారు. అలాగే, పదవీ విరమణ చేయనున్న అనుమల శ్రీనివాస్‌ను సత్కరించారు. కార్యక్రమంలో పాక వేదప్రకాష్, శ్రీనివాస్, కె.రఘు, శంకర్, నర్సయ్య, డోలి గోపాల్, సాంబమూర్తి పాల్గొన్నారు.

బీమాతో కార్యకర్తలకు భరోసా

● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం : బీఆర్‌ఎస్ కార్యకర్తలందరికి బీమా కల్పించి వారి కుటుంబాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా నింపారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన సారం స్వామి ఇటీవల పాము కాటుతో మృతి చెందాడు. బీఆర్‌ఎస్ పార్టీ రూ.2లక్షల బీమా చెక్కును ఆదివారం హనుమకొండలోని తన నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ సాగర్‌రెడ్డి, నాయకులు సారం సంపత్ పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం

పార్టీ కోసం శ్రమించిన కుటుంబాలను ఆదుకుంటానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన రావుల సారంగపాణి, మెట్టుపల్లి స్వామి, మాదినేని శ్రీనివాస్‌ల కుటుంబాలను ఆదివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటి బాబు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, నాయకులు అప్పె నాగార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్త కుటుంబానికి పార్టీ బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

ఆయకట్టు రైతులు అధైర్యపడొద్దు

ఖానాపురం : పాకాల ఆయకట్టు పంటలకు నీరు అందదనే భయంతో రైతులు అధైర్యపడొద్దని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు సూచించారు. మండలంలోని తుంగబంధం, సంగెం కాల్వలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు సమన్వయంతో పంటలకు నీరు అందించుకోవాలన్నారు. ఎక్కడా కూడా నీటిని వృథా చేసుకోవద్దని తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో గోదావరి జలాలను పాకాలకు తీసుకువచ్చి రైతులకు రెండు పంటలకు సరిపోను నీరు అందిస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాకాల ఆయకట్టు కింద పూర్తిస్థాయిలో పంటలు సాగు అవుతున్నట్లు వివరించారు. కాల్వల ఆధునీకరణ సైతం రానున్న రోజుల్లో ప్రారంభించుకోవడానికి అవకాశం ఉందన్నారు. పంటలు ఎండిపోకుండా పూర్తిస్థాయిలో నీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

పొలంలోకి దూసుకెళ్లిన కారు



ఖానాపురం : ప్రమాదవశాత్తు రోడ్డుపక్క పొలంలో కారు దూసుకెళ్లిన సంఘటన మండలంలోని బుధరావుపేట శివారులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహేష్ వ్యక్తి కారులో పాల్వంచ నుంచి జగిత్యాలకు వెలుతున్నాడు. ఈ క్రమంలో బుధరావుపేట శివారులో అదుపుతప్పి రోడ్డుపక్కకు పంట పొలంలోకి దూసుకెళ్లింది. దీంతో కారులో ఉన్న మహేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో ప్రమాదం తప్పింది.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

గీసుకొండ : మండలంలోని చంద్రయ్యపల్లిలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ వరంగల్ సంయుక్తంగా ఆదివారం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు దీకొండ నరసింహారావు, కార్యదర్శి అనంతుల కుమారస్వామి, కన్వీనర్ మామిడాల సుధాకర్, అసిస్టెంట్ గవర్నర్ రామగిరి రవీందర్, సభ్యులు విజయలక్ష్మి, శోభ, అర్చన, సర్పంచ్ ఆకుల స్రవంతి, రుద్రప్రసాద్, కార్యక్రమ సమన్వయకర్త కర్ణకంటి రాంమూర్తి, ఉప సర్పంచ్ వేణు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న క్లబ్ ప్రతినిధులు

కొమ్మాలలో ప్రత్యేక పూజలు

గీసుకొండ : మండలంలోని కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి దర్శించుకున్నారు. కొమ్మాల జాతర వేడుకల్లో భాగంగా ఆయన స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, ప్రధాన కార్యదర్శి మరిపూడి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మోలుగూరి శ్రీనివాస్, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరికట్ల ప్రవీణ్, నాయకులు ఏడాకుల రాజిరెడ్డి, మరిపూడి రోశయ్య, ముల్కప్రసాద్, ఆకుల వెంకన్న, జల్లెల శివ, బాదావత్ రమేష్, కేలోత్ రమేష్, గట్టు నారాయణరెడ్డి, తుమ్మలపల్లి శంకర్‌రావు, బిక్షపతి, అనిల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘం వార్షికోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న ఎండి.సాథిక్

నర్సంపేట : పట్టణంలోని ఎన్‌జీఓఎస్ పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార సంఘం(పరిమిత) రెండో విభాగం అధ్యక్షుడు రామగిరి యాదగిరిస్వామి అధ్యక్షతన ఆదివారం వార్షికోత్సవ మహాసభ నిర్వహించారు. ఈ మేరకు పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు ఎండి.సాధిక్‌పాష పొదుపు సంఘం వ్యవస్థాపకులు శశిరాజగోపాలన్, డీపీ ఇందిరా, వసుంధరల చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘంలో ప్రతి సభ్యుడు సకాలంలో క్రమశిక్షణ పాటిస్తూ పొదుపులు, అప్పు, కిస్తీలు సక్రమంగా చెల్లిస్తూ సంఘం అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రామగిరి యాదగిరిస్వామి, ఉపాధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, డైరెక్టర్లు అబ్దుల్ రజాక్, ఎండి.యాకుబ్, రేపక స్వామి, కపాటి నాగేశ్వర్‌రావు, ఆంగోతు వీరన్న, నీలం కోటేష్, నర్సయ్య, ఎర్ర మధుసూదన్, మాదాసి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

చెన్నారావుపేట : చెన్నారావుపేట శివారులోని ఈర్యతండాకు చెందిన ధరంసోత్ యాకయ్య-సరోజ కుమారుడు వీరేందర్-పావనిల వివాహానికి ఆదివారం బీఆర్‌ఎస్ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూడు రమేష్, రాజునాయక్, రాజేందర్, వీరన్న, సుమన్ రాథోడ్, లింగన్న, తదితరులు ఉన్నారు.

ఆలయానికి స్టూల్స్ బహూకరణ

పరకాల : పరకాల పట్టణంలోని శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానానికి కూర్చునేందుకు ఐదు స్టూల్స్‌ను పరకాలలోని గోవిందు కుమార్ దంపతులు బహూకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేవస్థానికి వచ్చే వృద్ధులకు స్టూల్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. దేవస్థానం అభివృద్ధికి, మౌళిక వసతులకు సహకరిస్తున్న భక్తులకు, దాతలకు చైర్మన్ వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న సుధీర్‌రెడ్డి



రాయపర్తి: సాయం అందిస్తున్న మిత్రులు

రాయపర్తి : మండలకేంద్రానికి చెందిన ఐత ఐలయ్య ఇటీవల మృతిచెందగా బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, పోగులకొండ వేణు, ఐత గడ్డం కుమార్, సుధాకర్, యాకయ్య, సంపత్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

మిత్రురాలి కుటుంబానికి ఆర్థికసాయం

రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన రామగిరి వెంకటేశ్వర్లు ఇటీవల మృతిచెందారు. కాగా ఆదివారం వెంకటేశ్వర్లు కూతురు సునీత పదోతరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రులు రూ.10వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మిత్రుల బృందం సభ్యులు వంచ సంపత్, ఈదుల కంటి రవీందర్‌రెడ్డి, సంది మహేందర్‌రెడ్డి, బాధ సుధాకర్, సీహెచ్ సారయ్య, సీహెచ్ రవి, మోహన్, సుమన్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

చెన్నారావుపేట : మండలంలోని కోనాపురం బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దొంగల రాజుకుమార్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి ఆదివారం రాజుకుమార్‌ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఆయన వెంట జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, నాయకులు కృష్ణచైతన్యరెడ్డి, తదితరులు ఉన్నారు.

మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దు



డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్సై తోట మహేందర్

చెన్నారావుపేట : మద్యం తాగి వాహనాలు నడిపి ప్రాణాలమీదికి తెచ్చుకోవద్దని ఎస్సై తోట మహేందర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని నర్సంపేట- నెక్కొండ ప్రధాన రహదారిపై ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీతో పాటు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల ధ్రువీకరణ పత్రాలు, పెండింగ్ చలానాలు పరిశీలించారు. నంబర్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం తాగి డ్రైవింగ్ చేసిన వ్యక్తులకు, ధ్రువీకరణ పత్రాలు, హెల్మెట్ లేనివారికి జరిమానా విధించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. పెండింగ్ ఫైన్‌లు చెల్లించాలని, తప్పనిసరిగా బండికి నంబర్ వేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జంపన్న, గణేష్, శివశంకర్, మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

వంద రోజుల హామీకి 9 ఏళ్లు..



పాదయాత్ర బృందానికి స్వాగతం పలుకుతున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, మహిళలు

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజశేఖర్

దుగ్గొండి : అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 9ఏళ్లు గడిచినా అతీగతి లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా నిర్వహిస్తున్న పాదయాత్ర మూడో రోజు ఆదివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈమేరకు పాదయాత్ర బృందానికి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, స్థానిక మహిళలు స్వాగతం పలికారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడారు. వర్గీకరణ చేయకపోతే బీజేపీ నాయకులను గ్రామాల్లోకి రాకుండా అడ్డుకుంటామన్నారు. అన్నీ జిల్లాలలో జరుగుతున్న పాదయాత్ర ఏప్రిల్ 3న హైదరాబాద్ చేరుకుని బీజేపీ కార్యాలయం ఎదుట నిరసన చేపడతామన్నారు. 4న హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొలగాని రవి, బొట్ల నరేష్, మధుకర్, రవి, పూర్ణ, ప్రశాంత్, దీపక్, చిరంజీవి, బాబు, రవీందర్, చేరాలు, సంధ్య, రజిత, యుగందర్ పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రాయపర్తి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండలకేంద్రంలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. అనంతరం బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహనాయక్, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, మండల ప్రధానకార్యదర్శి పూస మధు, మచ్చ లక్ష్మీనారాయణ, వనజారాణి, నవల, గారె నర్సయ్య, ఐత రాంచందర్, సుభాష్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, చెవ్వ కాశీనాథం, సారయ్య, కుక్కల భాస్కర్, భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌పీ పాదయాత్రకు సంఘీభావం

వర్ధన్నపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో దళిత శక్తి ప్రోగ్రాం(డీఎస్‌పీ) మండల కమిటీ ఆధ్వర్యంలో స్వరాజ్య పాదయాత్రకు మద్దతుగా సంఘీభావ యాత్ర ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్‌పీ జిల్లా కోశాధికారి ఆర్.మురళీకృష్ణ సంఘీభావ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల స్వరాజ్య స్థాపనకై డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ గతేడాది మార్చి 15న 10,000 కిలోమీటర్ల పాదయాత్రను ప్రారంభించారన్నారు. పాదయాత్ర ఆదివారంతో 8,500 కిలోమీటర్లు పూర్తికాగా అందుకు మద్దతుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సంఘీభావ యాత్ర చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఎస్‌పీ నాయకులు బర్ల నగేష్, తుమ్మల ప్రశాంత్, తూళ్ల హరీష్, కంజర్ల రంజిత్, పెండ్యాల లవ్‌కుమార్, అమరాజు మధు, బస్కూరి బాబు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



పాదయాత్ర చేపట్టిన డీఎస్‌పీ నాయకులు

ఘనంగా ఎల్లమ్మ బోనాలు

ఆత్మకూరు : మండలంలోని గుడెప్పాడ్‌లో ఆదివారం ఎల్లమ్మబోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఎల్లమ్మతల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ బీరం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీరం శ్రీలతరామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ బీరం రజనీకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన కూరగాయల సాగు

పెరిగిన మొక్కజొన్న, వరి

ఖానాపురం : మండలంలోని పలు గ్రామాల పరిధిలో రైతులు కూరగాయల సాగుపై దృష్టిసారించే వారు. కూరగాయల సాగు చేస్తూ ఆర్థిక భరోసాను కల్పించుకునే పరిస్థితి ఉండేది. కూరగాయల సాగు చేసుకునే రైతులు విక్రయించుకునే సమయంలో ధరలు అనుకున్నంత మేర లభించకపోవడంతో అన్నదాతలు వెనకడుగువేస్తున్నారు. కూరగాయల సాగు తగ్గే క్రమంలో మార్కెట్‌లలో కూరగాయల ధరలకు రెక్కలొస్తున్నాయి. గత సంవత్సరం యాసంగిలో మండల పరిధిలో 63 ఎకరాల్లో కూరగాయల సాగు చేశారు. కానీ ప్రస్తుతం పాకాల సరస్సులోకి గోదావరి జలాలు రావడంతో ప్రస్తుతం 33 ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. గోదావరి జలాల తరలింపుతో వరి పంట సాగు పెరిగిపోయింది. గత యాసంగిలో నీటి లభ్యత ఆధారంగా 4వేల ఎకరాల్లో వరి పంట సాగు కాగా ప్రస్తుతం 13వేల ఎకరాల్లో సాగయింది. అలాగే మొక్కజొన్న పంట సైతం గత సంవత్సరం 2,300 ఎకరాల్లో ఉండగా ప్రస్తుత సంవత్సరం 3,000 ఎకరాల్లో రైతులు పంటల సాగు చేసుకున్నారు.



సమ న్యాయం కోసం సంకల్పం తీసుకోవాలి

ఎమ్మెల్యే అరూరి రమేష్

ఐనవోలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి మహిళా సమ న్యాయంగా ఆడ, మగ పిల్లలను పెంచే విధంగా సంకల్పం తీసుకుని ముందుకు వెళ్లాలని బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీపీ మార్నేని మధుమతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రమేష్ హాజరైన ముందుగా మండలంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కస్తూరిబా టీచర్లు, వీఓ, వీఏఓ, అంగన్‌వాడీలు, వైద్య అధికారులు, సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, జీపీ అధికారులు, సిబ్బందిని శాలువాతో సత్కరించారు. అదేవిధంగా అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా మండలంలోని అన్ని గ్రామాల మహిళలకు సంక్రాంతి సంబురాల పేరిట నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 265 మంది మహిళలకు కుక్కర్, డిష్ సెట్, డబ్బాలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహలక్ష్మి పేరిట మహిళ పేరునే డబుల్ బెడ్రూం ఇవ్వాలని సంకల్పించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళల పేర అమలవుతున్న పథకాలను వివరించి, ఈ పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. కొంతమంది చిల్లర కూతలు కూసే నాయకులకు మహిళలు బుద్ధి చెప్పాలన్నారు. లోకల్ బాడీల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువగా రుణ సదుపాయం కలిగించి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలు తమకు నచ్చిన వృత్తిని ఎన్నుకుంటే అందులో వృత్తి నైపుణ్యత కలిగేలా శిక్షణ ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలే కాక ఏజీఎఫ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తు మహిళలకు అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల మహిళలందరు ఆవేదన చెందారన్నారు. జీఓ నంబర్ 58,59 అమలులో భాగంగా మంజూరైన పట్టాలను ఇద్దరు లబ్ధిదారులకు అందజేశారు. మహిళ బ్యాంక్ లింకేజీ ద్వారా మంజూరైన రూ.23.1 కోట్ల విలువ గల చెక్కును మహిళా సంఘాల ప్రతినిధులకు ఆయన అందజేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వరంగల్ (పర్వతగిరి) : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1987-88బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకొని పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం తమకు చదువు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.